జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట

బుధవారం సెప్టెంబర్ 23, 2026 పేజీలు:17




02లో

జడ్పీ పాఠశాలకు 12 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ - ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

## ట్రాఫిక్ ఆంక్షలు.. ప్రత్యామ్నాయ మార్గాలు సూచించిన పోలీసులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్ పట్టణంలో బుధవారం జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.జిల్లాలో పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో శోభాయాత్రలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని ఎస్పీ పేర్కొన్నారు.

### భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు

హైదరాబాద్ నుంచి రాయచూరు వైపు వెళ్లే వాహనాలు:పిస్తా హౌస్ కూడలి వద్ద ఎడమవైపు తిరిగి భూత్పూర్ రోడ్డులోకి వెళ్లాలి. అక్కడి నుంచి కొత్త బైపాస్ వద్ద కుడివైపు మళ్లి, పాలమూరు యూనివర్సిటీ సమీపంలోని ఫ్లైఓవర్ మీదుగా తమ గమ్యస్థానాలకు వెళ్లాలని పోలీసులు సూచించారు.

### హైదరాబాద్ నుంచి చించోలి వైపు వెళ్లే వాహనాలు:

పిస్తా హౌస్ కూడలి నుంచి భూత్పూర్ రోడ్డులోకి వెళ్లి, కొత్త బైపాస్ వద్ద కుడివైపు తిరిగి పాలమూరు యూనివర్సిటీ మీదుగా కోయిలకొండ ఎక్స్‌రోడ్ వద్ద ఎడమవైపు మళ్లి చించోలి వైపు వెళ్లాలి.భూత్పూర్ నుంచి రాయచూరు, చించోలి వైపు వెళ్లే వాహనాలు:భూత్పూర్ నుంచి పంచవతి స్కూల్ కూడలి వద్ద ఎడమవైపు తిరిగి పాలమూరు యూనివర్సిటీ సమీపంలోని ఫ్లైఓవర్ మీదుగా రాయచూరు వైపు వెళ్లాలి. చించోలి వెళ్లే వాహనాలు అదే మార్గంలో ఫ్లైఓవర్ దాటి కోయిలకొండ ఎక్స్‌రోడ్ వద్ద ఎడమవైపు మళ్లి చించోలి వైపు వెళ్లాలని సూచించారు.

### క్లాక్ టవర్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు:

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా క్లాక్ టవర్ కూడలి పరిసరాల్లో సాధారణ వాహనాల రాకపోకలను అన్ని వైపుల నుంచి పూర్తిగా నిలిపివేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. కేవలం గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించే వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతర వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.వాహనదారులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలిరానున్నందున ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పోలీస్ శాఖ సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.శోభాయాత్ర సందర్భంగా ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ జానకి కోరారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిబంధనలు



పాటిస్తూ పోలీసులకు సహకరించడం ద్వారా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ పేర్కొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిన్నంబావి, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలో దగడపల్లి గ్రామంలో మంగళవారం స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కొమ్మ బాలపీరు జయమ్మ కుమారుడు, కొమ్మ సురేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో, తీవ్ర శోకసంద్రంలో ఉన్న ఆయన కుటుంబాన్ని. 2009-2010 లో దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్నారు.మిత్రులంతా ముందుకు వచ్చారు. అందరూ కలిసి సేకరించిన రూ. 55,500 ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మ గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో సురేష్ భార్య సంధ్య కు అందజేశారు.కష్టకాలంలో కొండంత అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థుల సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. పూర్వ స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.55.500 ఆర్థిక సాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెన్త్ బ్యాచ్ స్నేహితులు విష్ణువర్ధన్, నిరంజన్, రాఘవేందర్, సురేష్, రవి, గోపాల్, రమేష్, చంద్రశేఖర్, మద్దిలేటి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# జడ్పీ పాఠశాలకు 12 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ - ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూపాయలు 12 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు అయిట్లు ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే నిధులు 10 లక్షలతో ఏర్పాటు చేసిన 154 బెంచిల ఫర్నిచర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాఠశాలలో గతంలో సి.ఎస్.ఆర్ నిధులతో భవనాలు,మరుగుదొడ్లను నిర్మించడం జరిగిందని నియోజకవర్గానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ పాఠశాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.



# తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

## - అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశాలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వెబెక్స్ ద్వారా మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా విభాగాల ఈఈలు, డీఈలు, ఏఈలతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో తాగునీటి సరఫరా, పైపులైన్ల నిర్వహణ, లీకేజీల పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు.పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని పైపులైన్లను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆయన సూచించారు. ఎక్కడైనా పైపులైన్లలో లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని ఆదేశించారు.ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా తాగునీరు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.




# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

## జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ డి.జానకి సమీక్ష

**జడ్చర్ల, సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి బ్యూరో ):**



పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె శాంతిభద్రతలు, నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. గతంలో ఇచ్చిన సూచనలు ఎంతవరకు అమలయ్యాయో పరిశీలించారు. పెండింగ్ కేసుల్లో సాక్ష్యాధారాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాల నమోదు, నిందితుల గుర్తింపు, చార్జ్‌షీట్ దాఖలు తదితర ప్రక్రియలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటిషన్లపై సత్వర విచారణ జరిపి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

### గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

గణేష్ నిమజ్జనం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన శోభాయాత్ర రూట్లను ముందుగానే పరిశీలించి, కీలక కూడళ్ల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని, గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శోభాయాత్రలు క్రమబద్ధంగా సాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో లైటింగ్, బారికేడింగ్, క్రేన్ తదితర భద్రతా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించాలని సూచించారు.అనుమతి లేని డీజేలు, అధిక శబ్దం, ప్రమాదకర విద్యుత్ వైరింగ్, నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.

### నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

జడ్చర్ల పట్టణ పరిధిలో నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీ, వాహన తనిఖీలను పెంచాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మహిళలు, బాలలు, వృద్ధుల ఫిర్యాదులపై సున్నితంగా స్పందించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆర్థిక సైబర్ మోసాల సందర్భంలో 1930 హెల్ప్‌లైన్పై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ ప్రజల భద్రత, నేర నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజల్లో నమ్మకం పెరిగేలా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఎస్పీ పర్యటనలో జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు

## మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

## నీటి విడుదలకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండటంతో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో డ్యాముల్లోకి నీటి చేరిక అంతంత మాత్రమే ఉంది దీంతో కృష్ణ తుంగభద్ర నది పరివాహ ప్రాంతాల రైతులు పంటలు క్రాప్ హాలిడే ప్రకటించడం జరిగినప్పటికీ కొందరు రైతులు ఆశతో పంటలు సాగు చేసుకోవడం జరిగింది. కానీ డ్యాముల్లోకి నీటి లభ్యత ఆధారంగా తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని అదనంగా ఉన్న నీటిని ఒకటి రెండు తడులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తుంగభద్ర జలాల్లో ఈ ఏడాది నీటి కేటాయింపులకు అనుగుణంగా మూడు టీఎంసీలు విడతల వారీగా విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే జూరాల ఆయకట్టుకు మరో ఐదు టీఎంసీలు అదనంగా విడుదల చేయించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు...



# జల వనరుల హద్దులను పక్కాగా గుర్తించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## - చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు

## - పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అవకాశం

**గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలోని చిత్తడి నేలలను పరిరక్షించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని,చిన్న కుంటలు,చెరువులు,రిజర్వాయర్లు తదితర జల వనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ మధుమోహన్,జిల్లా ఇన్‌చార్జి అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డితో కలిసి జిల్లా స్థాయి చిత్తడి నేలల సంరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ,సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని జల వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,వాటి విస్తీర్ణం,హద్దులు, ఇతర వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు.జిల్లాలో 101 చిత్తడి నేలలను గుర్తించామని,వాటి సరిహద్దులను క్షేత్రస్థాయిలో కొలిచి రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉందన్నారు.ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామాల్లో రీసర్వే పనులు కొనసాగుతున్నందున,ఆ పరిధిలో చిత్తడి నేలలు ఉంటే వాటి గుర్తింపు,సర్వే ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు.చిత్తడి నేలల పరిధిలో నివసించే ప్రజలతో గ్రామసభలు నిర్వహించి,వారి అభ్యంతరాలు,సూచనలను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల సమన్వయంతో సర్వే,హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ప్రతి జల వనరును క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి,వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు.సంబంధిత శాఖల జిల్లా అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,సమస్యలు ఎదురైన చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు.చిత్తడి నేలల సంరక్షణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు,అవసరమైన ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసరావు,నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు,సర్వే ఏడీ నూకరాజు,డీపీఓ శ్రీకాంత్,మత్స్యశాఖ అధికారి షకీలా భాను, ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వీజ్ అహ్మద్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్లనుఆవిష్కరించిన

## ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

## బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు కర్నూలు జిల్లా కేంద్రంలోని చల్లా కాంపౌండ్‌లో ఆవిష్కరించారు.దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాసపోగు జాన్, రాష్ట్ర నాయకులు రంగముని, అయిజ మండల ప్రజా దర్బార్ న్యూస్ రిపోర్టర్ ఎం. వీరేష్, బిఆర్.ఎస్వి. వి అయిజ మండల అధ్యక్షుడు మత్తలి తదితరులు ఎమ్మెల్యే విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాసపోగు జాన్ మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలకు ఎమ్మెల్యే విజయుడు హాజరుకావాలని ఆహ్వానించారు.దీనికి ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందిస్తూ మహాసభలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.



# జూరాల, ఆర్ .డి. ఎస్ కాలువ నీళ్ల కోసం రైతుల ఆవేదన ఇప్పుడు లీడర్ల హంగామా దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుంది!

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



జూరాల నుండి ఉండవెల్లి మండలం చివరి ఆయకట్టుకు నీళ్లు రావడం లేదని, కాలువలకు నీళ్లు వదలాలని నెలల తరబడి రైతులు, ప్రజా సంఘాలు గొంతు చించుకుని అరిచారు. అప్పుడు పట్టించుకోని అధికార, ప్రతిపక్ష పార్టీల లీడర్లు ఇప్పుడు హఠాత్తుగా చర్చలు, నిరసనల పేరుతో హడావిడి చేయడం చూస్త "దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు ఉందని రైతులు మండిపడుతున్నారు.

**(రైతుల ఆవేదన ఇదీ:)**

వరి, మొక్కజొన్న, పత్తి, మిరప, కంది ఉల్లిగడ్డ పంటలకు సరైన సమయంలో జూరాల. ఆర్ డి .ఎస్ కాలువకు నీళ్లు వదలాలని కోరాం. ఉండవెల్లి, మానవపాడు అల్లంపూర్ ఆయకట్టు రైతులు కలెక్టర్ ఆఫీసు చుట్టూ, ఇరిగేషన్ ఆఫీసు చుట్టూ తిరిగాం. పంటలు ఎండిపోతున్నా ఏ నాయకుడు పలకరించలేదు. ప్రభుత్వాలకు ముందుచూపులేదు.ఇప్పుడు పంట చేతికందకుండా పోయిన తర్వాత, టీవీల్లో కనిపించడానికి, ఫోటోలకు ఫోజులివ్వడానికి లీడర్లు, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు కాలువ దగ్గరకు వస్తున్నారు.అసలు రైతుకు కావాల్సింది చర్చలు కాదు, నీళ్లు. అధికార పార్టీ వాళ్లు గతంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షం వాళ్లు రాజకీయం చేయడానికి ఈ నిరసనలను వాడుకుంటున్నారే తప్ప, రైతు కన్నీరు తుడిచే ఆలోచన ఎవరికీ లేదని గ్రామాల్లో చర్చ జరుగుతోంది. అదేవిధంగామాజీ సర్పంచ్ శేషన్ గౌడ్ మాట్లాడుతూ "రైతు బతుకుతున్నప్పుడు కాపాడాలి, పంట ఎండిపోయాక కాదు. జూరాల కాలువకు నీళ్లు వదలాలని మేము 2 నెలల క్రితమే వినతిపత్రం ఇచ్చాం. ఇప్పుడు లీడర్లు చేస్తున్నది రైతు కోసం కాదు, ఓట్ల కోసం డ్రామా'' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**(రైతుల డిమాండ్: )**

వెంటనే ఆర్. డి ఎస్,జూరాల ప్రధాన కాలువలకు పూర్తి స్థాయిలో నీళ్లు విడుదల చేసి, చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందేలా చూడాలి, లేకపోతే రైతులే పెద్ద ఎత్తున కాలువను ముట్టడించె పరిస్థితి తీసుకురాకూడదని ప్రభుత్వానికి హితవు పలికారు.

# జూరాల నీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరితా తిరుపతయ్య

**గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న రైతుల పంటలను కాపాడేందుకు జూరాల డ్యామ్ (ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు) నుంచి సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్,టీజీఎస్‌జీడీసీఎఫ్ఎల్ చైర్మన్ సరితా తిరుపతయ్య జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.గద్వాల ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోయిందని,భూగర్భ జలాలు కూడా అడుగంటడంతో రైతులు పంటలకు అవసరమైన సాగునీటిని అందించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె వినతిలో పేర్కొన్నారు.ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నందున సకాలంలో సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని జూరాల డ్యామ్ నుంచి అవసరమైన నీటిని సాగునీటి కోసం విడుదల చేయడానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరారు.నీటి విడుదల,పంపిణీలో రైతుల అవసరాలకు ప్రాధాన్యత కల్పించి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా నీటిపారుదల శాఖ



అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జూరాల నీరు అందితే ఈ ప్రాంతంలోని వేలాది ఎకరాల పంటలను కాపాడటంతో పాటు అనేక రైతు కుటుంబాల జీవనోపాధిని రక్షించవచ్చని సరితా తిరుపతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,సర్పంచ్‌లు,మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరచాలి

## - ప్రైమరీ స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి సురేష్

**మల్దకల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు సమర్థవంతంగా కృషి చేయాలని మండల విద్యాధికారి జి.సురేష్ సూచించారు.మల్దకల్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన ప్రమాణాల మెరుగుదల,విద్యా కార్యక్రమాల అమలుపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్),ఎస్ఏ-1 పరీక్షలు,రిమీడియల్ టీచింగ్,పరఖ్-2024 ఫలితాల విశ్లేషణ,ప్యానెల్ రివ్యూ,టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్,పాఠ్య ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు.మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.ఎఫ్ఏ-1,ఎఫ్ఏ-2 పరీక్షల ఫలితాలను విశ్లేషించి విద్యార్థుల అభ్యసన లోపాలను గుర్తించాలని,అవసరమైన వారికి రిమీడియల్ టీచింగ్ ద్వారా ప్రత్యేక సహాయం అందించాలని సూచించారు.కాంప్లెక్స్ నోడల్ అధికారి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం కొనసాగింది.విద్యార్థుల ప్రగతిని నిరంతరం సమీక్షిస్తూ,ఉపాధ్యాయులు ముందుగానే పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసుకుని బోధనను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.పరఖ్-2024 ఫలితాలను విశ్లేషించడంతో పాటు ప్యానెల్ రివ్యూ ద్వారా పాఠశాలల విద్యా ప్రమాణాలను సమీక్షించి,అవసరమైన మెరుగుదల చర్యలపై చర్చించారు.సమావేశంలో ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ టీమ్ సభ్యులు జయమ్మ,అంజనేయులు,రిసోర్స్ పర్సన్లు రాఘవేంద్ర,కిషోర్,సీఆర్‌పీ పరమన్న,కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# గణనాథులను సందర్శించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**





అలంపూర్ నియోజక వర్గం అయిజ పట్టణ కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెలసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్సీ సంపత్ కుమార్ ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమాజంలో సమానత్వాన్ని మరియు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. అదేవిధంగా సమాజంలో అందరూ కుల కుల వివక్ష లేకుండా వర్ణ వివక్ష లేకుండా ఉండాలని ఆనాడు మొదలైన ఆచారం నేటికి కొనసాగించబడుతుందని, హిందూ సాంప్రదాయ పద్ధతి ప్రకారం మట్టిని తీసుకొచ్చి దేవుడిగా మలిచి మళ్లీ అదే మట్టిని నీటిలో కలిపి ప్రకృతితో జరిగేటువంటి ఈ పండుగ ప్రకృతితో ముడిపడినటువంటి పండుగ కనుక వాతావరణానికి ఎలాంటి హాని చేయకుండా మట్టి గణపతులను పూజించాలని అన్నారు

## ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన

**మల్దకల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**




11వ,జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మల్దకల్‌లో విద్యార్థులకు ఆయుర్వేదం,ఆరోగ్యం,ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, మండల విద్యాధికారి జి.సురేష్,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు యు.రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉషారాణి విద్యార్థులకు ఆయుర్వేద వైద్య విధానం ప్రాముఖ్యత,ప్రకృతి సిద్ధమైన ఆహారం,వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.రోజువారీ జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడుతూ,భారతీయ సంప్రదాయ వైద్య విధానాల్లో ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానం ఉందని,చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తూముకుంట గ్రామంలో భర్త ఇంటిముందు మొదటి భార్య నిరాహార దీక్ష

ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తూముకుంట గ్రామంలో మొదటి భార్య ఉండగా రెండో భార్యను దొంగ పెళ్లి చేసుకున్న మొగుడి ఇంటి ముందు మొదటి భార్య నిరాహారదీక్ష చేపట్టిన కొంకల అమ్మాయి. వివరాల్లోకి వెళితే కొంకల గ్రామానికి చెందిన అరుణ అలియాస్ పల్లవిని 2021లో తూముకుంట గ్రామానికి చెందిన మద్దిలేటి కుమారుడు భాస్కరు అను వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. పెళ్లి అయి ఐదు సంవత్సరాలు అయిన తర్వాత కూడా తనకు సంతానం కలగలేదనే నెపంతో మొదటి భార్య తెలియకుండా అరిగిద్దకు చెందిన అమ్మాయిని దొంగతనంగా రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయమై తనకు న్యాయం జరిపించాలని మొదటి భార్య అయిన అరుణ అలియాస్ పల్లవి తూముకుంట గ్రామంలోని మొగుడి ఇంటి ముందు ధర్నా చేపట్టింది.





# "పారిశుద్ధ్యం మాదే.. సమస్యలు కూడా మావేనా?"

## "జీతాల కోసం వేచి చూశాం.. విధులకు వెళ్తే పనిముట్లు లాక్కున్నారు!"

## డీ.పీ.ఓను ఆశ్రయించిన మేడికొండ పారిశుద్ధ్య కార్మికులు

ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం లోని మేడికొండ గ్రామంలో పదేళ్లుగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పనిచేస్తున్నాం.. మా సమస్యలను మాత్రం పట్టించుకునే వారు లేరు" అంటూ మేడికొండ గ్రామ పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా పంచాయతీ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగామూడు నెలలుగా జీతాలు పెండింగ్‌లో పెట్టారు.. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా మా ఖాతాల్లో జమ కావడానికి నెలలు పడుతోంది" అని కార్మికులు తెలిపారు. అలాగే జీతాల కోసం అడిగితే విధులకు వెళ్లొద్దని కాదు.. మా హక్కుగా రావాల్సిన జీతం కోసం నిరసన తెలిపాం" అని పేర్కొన్నారు. అలాగేఈ నెల 14న జీతాల సమస్యపై విధులకు హాజరు కాకుండా నిరసన తెలిపామని, అనంతరం 16న రెండు నెలల జీతాలు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. అదేవిధంగా 17న విధులకు హాజరయ్యేందుకు వెళ్లిన సమయంలో గ్రామ సర్పంచ్ బంధువు (మామ) ఏసన్న తమ పనిముట్లను తీసుకెళ్లడంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసినట్లు కార్మికులు ఆరోపించారు.మా చేతుల్లో ఉన్న పనిముట్లను తీసేసి.. మేము ఎలా పారిశుద్ధ్య పనులు చేయాలి?" అని ప్రశ్నించారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం మా బాధ్యత.. కానీ విధులు నిర్వహించేందుకు అడ్డంకులు సృష్టించడం ఎందుకు?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగామా సమస్యను గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు.. మాకు సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించారు" అని కార్మికులు ఆరోపించారు. మా సమస్యపై అధికారులు జోక్యం చేసుకుని మాకు విధులు సక్రమంగా నిర్వహించే అవకాశం కల్పించాలి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని వారు డీపీఓను కోరారు.పారిశుద్ధ్య కార్మికుల ఫిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారి సానుకూలంగా స్పందించి, విషయాన్ని పూర్తిగా పరిశీలించి, సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం సదరం క్యాంపు పేరుతో దివ్యాంగులతో ఆటలా?

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22:



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది.సదరం క్యాంపు పేరుతో దివ్యాంగ పిల్లలు,వారి తల్లిదండ్రులను పగలంతా పడిగాపులు కాసేలా చేసిన అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఉదయం 10 గంటలకల్లా రండి"అని ఊదరగొట్టి.జిల్లాలోని వివిధ మండలాల నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న స్కూలు పిల్లలు మరియు ఇతర దివ్యాంగుల కోసం సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.ఉదయం 10 గంటలకల్లా చింతలపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకోవాలని అందరికీ మెసేజ్‌లు పంపారు. అధికారుల మాటలు నమ్మి, నడవలేని, కదలలేని దివ్యాంగ పిల్లలతో తల్లిదండ్రులు ఉదయాన్నే వ్యయప్రయాసలకోర్చి క్యాంపు వద్దకు చేరుకున్నారు.మధ్యాహ్నం 3 దాటినా దర్శనమివ్వని అధికారులు,డాక్టర్లుఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలు దాటినా, అక్కడకు ఏ ఒక్క డాక్టరు గానీ అధికారి గానీ రాలేదు.కనీసం క్యాంపు ఎప్పుడు మొదలవుతుందో, డాక్టర్లు ఎందుకు రాలేదో చెప్పే నాథుడే కరువయ్యాడు. కనీస సౌకర్యాలు లేని చోట, దివ్యాంగ పిల్లలతో తల్లిదండ్రులు పడిన అవస్థలు వర్ణనాతీతం. ఆకలిదప్పులతో, అధికారుల రాక కోసం ఎదురుచూసి విసుగు చెందిన పలువురు చివరకు చేసేది లేక నిరాశగా వెనుతిరిగారు.సాక్షాత్తూ జిల్లా కేంద్రంలోనే ఈ దుస్థితా? మారుమూల పల్లెల్లో కాదు,సాక్షాత్తూ జిల్లా కేంద్రంలోనే అధికారుల తీరు ఇలా ఉంటే ఇక సామాన్యులకు దిక్కెవరు? దివ్యాంగుల పట్ల కనీస కనికరం లేకుండా,వారిని గంటల తరబడి నిరీక్షించేలా చేయడం అధికారుల అమానవీయ ప్రవర్తనకు నిదర్శనం. బాధ్యత గల అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి!దివ్యాంగులతో చెలగాటం ఆడిన ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. సదరం క్యాంపుకు డాక్టర్లు ఎందుకు రాలేదు? ముందుస్తు సమాచారం ఇవ్వకుండా దివ్యాంగులను ఎందుకు ఇబ్బంది పెట్టారు? దీనికి కారణమైన బాధ్యులెవరు? అనే దానిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.భవిష్యత్తులో ఇలాంటి క్యాంపులు నిర్వహించేటప్పుడు సరైన ప్రణాళికతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# యువ ఆపదమిత్ర విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం ముగింపు





**ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 22:** వేడుకలు 10వ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ బీచుపల్లిలో,తెలంగాణ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఆపదమిత్ర విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి ఎ.నిర్మల మరియు 10వ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ బి. ఆదినారాయణ హాజరై వాలంటీర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఏడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో ఎన్ఎస్ఎస్, భారత్ స్కౌట్స్ గైడ్స్,నెహ్రూ యువ కేంద్ర సంఘటన్‌కు చెందిన మొత్తం 91 మంది వాలంటీర్లకు ప్రథమ చికిత్స,సి పి ఆర్ అగ్నిప్రమాదాల నివారణ,రక్షణ మరియు తరలింపు చర్యలు,తాడు ఎక్కడందిగడం, ర్యాపెల్లింగ్,రివర్ క్రాసింగ్ తదితర అంశాల్లో సైద్ధాంతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం మరియు నైపుణ్యాలను అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా వినియోగించి, తమ భద్రతనుకాపాడుకుంటూనే బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.విపత్తు సంభవించినప్పుడు అత్యవసర సేవలు చేరుకునేలోపు వాలంటీర్లు బాధితులకు ప్రాథమిక సహాయం,రక్షణ మరియు సహాయక చర్యలుఅందించడంలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు.అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వాలంటీర్లకు జిల్లా రెవెన్యూ అధికారి మరియు బెటాలియన్ కమాండెంట్ చేతుల మీదుగా పాల్గొన్న ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ ఎం.పార్థసారథి రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, రాజేశం, లక్ష్మణ్ బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభకు వేదికగా ఎస్‌జీఎఫ్ పోటీలు.

## వీపనగండ్లలో ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా పోటీలు

**వీపనగండ్ల,ప్రజా జ్యోతి రిపోర్టర్.:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాల, గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలకు చెందిన సుమారు 450 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలురు, బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు.క్రీడా పోటీలను సర్పంచ్ మీసాల పర్వతమ్మ, ఎంపీడీవో నరసింహ, రెవెన్యూ అధికారి ఖాజా మైనుద్దీన్, ప్రిన్సిపాల్ శివగౌడ్, ఎంఈఓ నరసింహ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మండలం దేవబండ గ్రామ శివారులోని నేషనల్ హైవే భరత్ మాల రోడ్డుపై మరమ్మత్తులు నిర్వహిస్తున్న విద్యుత్ స్తంభానికి ఢీకొని గట్టు మండలం తప్పట్ల మొరుసు గ్రామానికి చెందిన బీసన్న గౌడ్ 35 అక్కడికక్కడే మృతి చెందాడు





# దివ్యాంగుల ధ్రువీకరణకీ ప్రత్యేక వైద్య శిబిరం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా లో.అర్హులైన దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు, ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో మంగళవారం గద్వాలలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద మానసిక సమస్యలున్న దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక మెగా సదరం శిబిరంను కలెక్టర్ సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు అనంతరం మాట్లాడుతూ మానసిక వైకల్యంకు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా మానసిక వైద్య నిపుణులు పరీక్షించి, సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు మానసిక వైకల్యానికి సంబంధం లేని ఇతర వైద్య సమస్యలతో వచ్చిన వారిని జనరల్ మెడిసిన్ విభాగానికి రిఫర్ చేసి, సంబంధిత వైద్యులు పరీక్షించి నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు పక్షవాతం, ఇతర శారీరక అనారోగ్యాలు వంటి సమస్యలకు మానసిక వైకల్య ధ్రువీకరణ ఇవ్వడం సాధ్యం కాదని, అటువంటి వారు సంబంధిత వైద్య విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి కేసును సంబంధిత వైద్యులు పూర్తిగా పరిశీలించిన  మాత్రమే ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు టోకెన్ నంబర్లు కేటాయించి, సీరియల్ నంబర్ ప్రకారం లోపలికి పంపించి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు శిబిరంలో అందుబాటులో ఉన్న స్లాట్లకు అనుగుణంగా లబ్ధిదారులను క్రమబద్ధీకరిస్తూ, రద్దీ లేకుండా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామన్నారు. శిబిరం వద్ద అనవసరమైన రద్దీ లేకుండా, మానసిక వైకల్యానికి సంబంధించిన వారు మాత్రమే సంబంధిత విభాగంలో నమోదు చేసుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని  సూచించారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న 92 మంది దివ్యాంగుల్లో 58 మంది చిన్నారులు ఉన్నారని ఈనెల 23వ తేదీన కూడా శిబిరం ఉంటుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు పర్యటనలో డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఎం అరుణ, ఏపిఎం భీమన్న, డా. హేమలత, డా.ప్రదీప్, తదితరులున్నారు

# మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌లో చేరికల జోరు

## - బీఆర్ఎస్‌కు చెందిన 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):






మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన మహ్మద్ నిహాజ్, నవాజ్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యుడు చల్లా వంశీచందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని గ్రామ, వార్డు స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సి డబ్ల్యూ సి సభ్యుడు చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలు, విధానాలపై విశ్వాసంతో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాసుల రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్, కార్పొరేటర్లు ఉమర్ కోత్వాల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టు కుడి కాలువ నీటి విడుదలకు గ్రీన్ సిగ్నల్

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గద్వాల నియోజకవర్గంలో గత వారం రోజులుగా జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు నీరు రాకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్లెక్కి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు ౧+టా+ణజఖీా చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య చొరవ తీసుకున్నారు. రైతుల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోరాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు.

**(సీఎం సానుకూల స్పందన:)**

సరితమ్మ విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి ఆదేశాలు జారీ చేశారు.

**(నేడు నుంచి నీటి విడుదలకు హామీ)**

అధికారుల సమాచారం మేరకు నేడు (సెప్టెంబర్ 23) మధ్యాహ్నం నుంచి జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు నీటిని విడుదలలి చేయనున్నట్లు సీఎం కార్యాలయం హామీ ఇచ్చింది. దీంతో జూరాల




ఆయకట్టు కింద సాగు చేస్తున్న వేలాది మంది రైతులకు ఊరట లభించనుంది. ఖరీఫ్ పంటలు ఎండిపోయే దశలో ఉండగా వచ్చిన ఈ నిర్ణయం రైతుల్లో హర్షం వ్యక్తం చేస్తోంది. అదేవిధంగా గద్వాల నియోజకవర్గ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సరితా తిరుపతయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

## అధికారులకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులు, భారత్‌మాల జాతీయ రహదారి, రైల్వే లైన్ డబ్లింగ్, పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత్‌మాల, జాతీయ రహదారులు, రైల్వే లైన్ డబ్లింగ్, బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారం, కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, ఎం.జి.కె.ఎల్.ఐ, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్టులతో పాటు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, దేవరకద్ర మండలాల్లో రైల్వే భూసేకరణకు సంబంధించిన అవార్డులు, పరిహారం చెల్లింపులు, ఖాతా ధ్రువీకరణ, న్యాయస్థాన కేసులు, వివాదాస్పద భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, కోర్టు కేసులు, ఇతర వివాదాలను స్పష్టంగా వర్గీకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. భూత్పూర్ మండలంలో భారత్‌మాల జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి స్థానిక భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వారితో సమావేశం నిర్వహించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారానికి సంబంధించిన ప్రైవేట్ భూముల సర్వేను అదనపు సర్వేయర్లను నియమించి పది రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, అమర్‌రాజా పరిశ్రమ రహదారి, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ఏ దశలోనూ జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, ఆర్డీఓ నవీన్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.




## రామ్మందిర్ గణేశుని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**నర్వ సెప్టెంబర్ 21 ప్రజజ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని రామ్ మందిర్ గణేష్ ని గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, దర్శించుకున్నారు, అనంతరం గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డికి ఆర్యన్ గ్రూపు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సర్పంచ్ గారికి గణేష్ జ్ఞాపిక మెమొంటోను అందజేశారు ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్యన్ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారూ





## ఎస్.టి.యు వసంతోత్సవాలను జయప్రదం చేయాలి

- రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు రమేష్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

ఈనెల 27న, హైద్రాబాద్‌లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించే రాష్ట్ర పాధ్యాయ సంఘం 80వ, వసంతోత్సవాలను జయప్రదం చెయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ జిల్లాకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు విచ్చేయుచున్నార ని,జిల్లాలోని ఉపాధ్యాయులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘ నాయకులలు, పాఠశా ల ఉపాధ్యాయులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే. రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం 1947 జూన్ 9న,ఆవిర్భవించిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతోందని, ఉపాధ్యాయుల హక్కులు,సంక్షేమంతో పాటు బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి కూడా ముందుండి,ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు,విద్యా ప్రమాణాల పెంపునకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని,ప్రస్తుతం పెండింగు లో ఉన్న డి ఏ లన్నీ విడుదల చేసి 51% ఫిట్మెంట్తో పిఆర్సి ప్రకటించాల ని,సిపిఎస్ నురద్దు చేసి ఓపిఎస్ అమలుపరచాల ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సాయిబాబు,ఉపాధ్యాయులు సురేందర్,భా స్కర్,అజీమ్,రఘునందన్ గౌడ్,నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.



# మహిళలు పరస్పరం సహకరించుకుంటూ ఆర్థికంగా ఎదగాలి

## 'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహిళలు తమలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, పరస్పరం సహకరించుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని 'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆమె సందర్శించి మహిళలకు అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. కేంద్రంలో టైలరింగ్, కంప్యూటర్ బేసిక్స్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ తదితర మొత్తం ఐదు విభాగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయం ఉపాధి పొందడంతో పాటు వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందుతున్న మహిళలతో కలెక్టర్ ముచ్చటించి, శిక్షణ తీరుతెన్నులు, కోర్సు పూర్తయిన తర్వాత లభించే ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు రూపొందించిన వివిధ కోర్సుల ప్రాజెక్టులు, ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించి వారి నైపుణ్యాలను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మహిళలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని అన్నారు. ఒకరికి కుట్టుపనిలో నైపుణ్యం ఉంటే, మరొకరికి కంప్యూటర్ లేదా మార్కెటింగ్‌లో పట్టు ఉండవచ్చని, అనవసర పోటీకి బదులుగా పరస్పరం తమ నైపుణ్యాలను పంచుకుని జట్టుగా పనిచేస్తే వ్యాపార రంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, పొందిన శిక్షణను ఆదాయ మార్గాలుగా మలచుకోవాలని ఆమె పేర్కొన్నారు.అనంతరం రెడ్డి మహిళా హాస్టల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాగా, 'మహబూబ్‌నగర్ ఫస్ట్' ఆధ్వర్యంలో యెన్నం శ్రీనివాస్ రెడ్డి అమలు చేస్తున్న హెల్త్ కిట్, హెల్త్ కార్డు, క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్స్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు, పయనీర్, ఎన్ఎంఎం ఎస్ తదితర కార్యక్రమాలకు సంబంధించిన విద్యార్థినుల కళారూపాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎన్.పీ. నేహా శ్రీ, 'మహబూబ్‌నగర్ ఫస్ట్' పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌చార్జి నిజలింగప్ప, అనిల్, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యకరమైన ఆహారం ఆరోగ్యకరమైన అలవాట్లపై విద్యార్థులకు అవగాహన...

## -ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ సురేష్

**నాగర్‌కర్నూల్: సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 11వ,ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆయుష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా మేనేజర్ డాక్టర్.సురేష్ మాట్లాడుతూ విద్యార్థి నిత్యం ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం,మంచి ఆరోగ్య అలవాట్లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని,యోగ,ధ్యానం,వెల్‌నెస్వాక్,ఆయుర్వేదం,ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం ప్రాధాన్యత,ఆరోగ్యకర ఆహారం,ఆరోగ్యకరమైన అలవాట్ల పై అవగాహన నిర్వహించా రు.కార్యక్రమంలో మెడికల్ అధికారి డాక్టర్ ఎం.డి. షాబాజ్ మాలిక్,యోగా ఇన్‌స్ట్రక్టర్లు సాగర్, అంజలి,ప్రాథమిక ఉపాధ్యాయులు బాలసాగర్,హరిబాబు,లక్ష్మీ నరసింహ పాల్గొన్నారు.




# అయిజకు చెందిన మోటార్ మెకానిక్ కూతురు నఫీసాకు నీట్ లో ఎంబీ.బీఎస్ సీటు

**ఆలంపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మున్సిపాలిటీకి చెందిన మోటార్ మెకానిక్ మైబు కుమార్తె నఫీసా ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీ.బీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా నఫీసాను ఆమె స్వగృహంలో ఘనంగా సన్మానించి అభినందించారు. పేద, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించిన నఫీసా భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.



## జుర్యాల సందర్శనను అడ్డుకున్న పోలీసుల తీరుపై బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప ఆగ్రహం

**కృష్ణా సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

ఈరోజు జుర్యాల సందర్శనకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు గారు రైతులతో ముఖాముఖి నిర్వహించడానికి వస్తున్న సందర్భంగా ఆ యొక్క కార్యక్రమానికి కృష్ణా మండలం నుంచి బిజెపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లె నర్సప్ప దండు రాఘవేంద్ర గార్లను వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు .ఈ సందర్భంగా మాట్లాడిన మండల అధ్యక్షులు నల్లె నరసప్ప గారు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం .దేశానికి అన్నం పెట్టేదే రైతు అని ఆ రైతులు పండించే పంట ఈరోజు జూర్యాల కింద రైతులు పంట పొలాలకు నీళ్లు ఇవ్వకుండా ఈ యొక్క ప్రభుత్వం చోద్యం చూస్తుందని పక్కా కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పైనుంచి నీళ్లు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా రైతులకు పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని ఈ వర్షాకాలంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే భవిష్యత్తు వేసవికాలంలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.జూర్యల సందర్శనకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని, పలువురిని అరెస్టు చేయడాన్ని బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లె నర్సప్ప, దండు రాఘవేంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు, స్థానిక పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లే నాయకులను అడ్డుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. పోలీసుల చర్యలు ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా ఉన్నాయని నల్లె నర్సప్ప అన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం, పర్యటనలను అడ్డుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా పోలీసులు ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని నల్లె నర్సప్ప డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర, సచిన్ బట్,బి జే యం మండల అధ్యక్షులు ఒట్టేవొల్ల సురేష్, ఆంజనేయులు ఉన్నారు



# జిల్లాలో మోస్తరు వర్షాలు - ఉప్పునుంతలలో అత్యధికం

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో మంగళవారం ఉదయం: 8:30 నుంచి సాయంత్రం 5:00 వరకు పలు ప్రాం తాల్లో వర్షపాతం నమోదయ్యింది.ఉప్పునుతలలో అత్యధికంగా 25 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. ఎ ల్లికల్ 24.3,కల్వకుర్తిలో 20.5, కొండారెడ్డిపల్లి లో 20, అచ్చంపేటలో 16.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ వెల్లడించింది.



# తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

మిషన్ భగీరథ తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగ ళవారం మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద నీటి సరఫరాపై అధికారులతో సమీక్షించి సమస్యల ను తెలుసుకుని,పైప్ లైన్లు పంపింగ్ సామర్థ్యం సాంకేతిక సమస్యలపై చర్చించి ప్రజలకు తాగు నీటికి ఇబ్బందులు లేకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.



## రవాణా శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

### - రికార్డులు,సిబ్బంది హాజరు పరిశీలన- దరఖాస్తుదారులతో వివరాల సేకరణ- సిబ్బంది సమయపాలన పాటించాలి - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మల్కాపూర్ గేట్ సమీపంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం ఆకస్మికతనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్,అక్కడి పరిపాలనా వ్యవహారాలు,ప్రజలకు అందుతున్న సేవలు,సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను సందర్శించి,ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్న పనులపై అధికారులనడిగి తెలుసు కుని,పలు రికార్డులు,దరఖాస్తుల వివరాలు,సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు.కార్యాలయా నికి వచ్చే ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందుతున్నాయా అని పరిశీలించి విధులకు సకాలంలో హాజరై,సమయపాలన పాటించాలని,కార్యాలయానికి వచ్చే ప్రజలను అనవసరంగా వేచిఉండేలా చేయకుండా,దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో జాప్యం,నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం కార్యాలయానికి వచ్చిన ఓ దరఖాస్తుదారుడితో నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకుని,లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న తేదీ,దరఖాస్తు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు,రుసుము చెల్లింపు ఇతరఅంశాలపై ఆరా తీసి,ఆన్‌లైన్‌లో నిర్దేశించిన దరఖాస్తు రుసుము మాత్రమే వసూలు చేస్తున్నారా? లేదా అదనంగా డబ్బులు చెల్లించాల్సి వస్తుందా? దరఖాస్తు చేసి ఎన్ని రోజులైంది,దరఖాస్తు ప్రక్రియలో అధికారులు,సిబ్బందినుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? వంటి అంశాలను దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అందించే సేవలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుము మాత్రమే వసూలుచేయాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తు దారుడికి అవసరమైన సమాచారం స్పష్టంగా అందించి,సేవలను సులభతరం చేయాలన్నారు.రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా,నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో సేవలందించాలని,ప్రభుత్వ కార్యాలయాల పనితీరు ప్రజలకు అందించే సేవల ఆధారంగానే అంచనా వేయబడుతుందని, అందువల్ల ప్రతి ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.